ప్రకాశ్ వారి
రేణుకాదేవి
(పరశురామావతారం)
మహాత్మ్యం
నిర్మాత-దర్శకుడు: కె. యస్. ప్రకాశరావు

* టెక్నీషియన్స్ *

నిర్మాత, దర్శకుడు :	కె. యస్. ప్రకాశరావు
కథ, మాటలు :	డి. వి. నరసరాజు
పాటలు, పద్యములు :	ఆరుద్ర
కెమేరా :	నారాయణన్
స్పెషల్ ఎఫెక్ట్సు :	ఎ. జి. నాయర్
సౌండు :	టి. రామచంద్రరావు
సాంగ్ రికార్డింగ్ ;	జీవా
మ్యూజిక్ :	ఎల్. మల్లేశ్వరరావు
కళ :	కె. కృష్ణకుమారి
దుస్తులు :	వీరాస్వామి
ఎడిటింగు :	రాజన్
మేకప్ :	భద్రియ్య
డాన్సు :	వెంపటి
ప్రొడక్షన్ సూపర్‌విజన్ :	నరసింహమూర్తి
ప్రొడక్షన్ మేనేజరు :	యస్. సర్వణన్

నేపథ్య గాయకులు :–

సుశీల, జిక్కి, జానకి, ఘంటసాల, ఏ. ఎమ్. రాజా,
పి. బి. శ్రీనివాస్. మాధవపెద్ది, వైదేహి.

అసిస్టెంట్సు :–

డైరెక్షన్ :	బాపయ్య
కెమేరా :	శాయి, యతిరాజు
సౌండు :	మోహన్, రాజు
మేకప్ :	మల్లిఖార్జునరావు, శంకర్
ఎడిటింగు :	యస్. సర్వణన్
స్టూడియో :	పబ్లిసిటి :
ప్రకాష్.	చిత్రలేఖ

ప్రీమియర్ రిలీజ్ త్వరలో—

పద్మశ్రీ వారి * జగన్నాటకం *

కృష్ణకుమారి • సూర్యకళ • అమర్‌నాథ్ • సి. యస్. ఆర్
ఆర్. నాగేశ్వరరావు • బాలక్రిష్ణ మొ॥ వారు.

నటీనటులు

జి. వరలక్ష్మి	గుమ్మడి
సూర్యకళ	రమణారెడ్డి
ఆదోని లక్ష్మి	రాజనాల
మోహన	మిక్కిలినేని
ఉదయం	రామమోహన్
విజయలక్ష్మి	వేలంగి
జ్యోతి	అప్పారావు

విశ్వనాథం — కృష్ణరావు

★

గెస్టు ఆర్టిస్టులు :—

జమున	జగ్గయ్య
కృష్ణకుమారి	బాలయ్య
శోభ	రమణమూర్తి

కె. కృష్ణ — కె. వి. యస్. శర్మ

రేణుకాదేవి మహాత్మ్యం

(పరశురామావతారం)

... కథా సంగ్రహం ...

రేణుకాసురుడు ప్రజానురంజకుడైన ప్రభువు. అతనికి ముగ్గురు భార్యలు. కాని సంతానం లేదు. సంతానం కొరకు తపస్సుచేయగా, పార్వతీదేవి ప్రత్యక్షమై, అతనికొక ఫలం ప్రసాదించింది.

ఆ ఫలం తీసుకెళ్ళి రేణుకాసురుడు తన పెద్దభార్యకిచ్చాడు. అందుకు చిన్న రాణులిద్దరూ (వనజ, జలజ) అసూయపడ్డారు.

పెద్దరాణికి ఆడపిల్ల కలిగింది. బిడ్డకు "రేణుక" అని నామకరణం చేశారు. దేశమంతటా వుత్సవాలు, వూరేగింపులూ జరిపించారు.

అసూయతో రగిలిపోతున్న సవతితల్లులు పసిబిడ్డ రేణుకను ఏలాగయినా చంపివేయాలని ప్రయత్నాలు సాగించారు. అందుకు ఒక మాయావిని నియోగించారు. మాయావి అర్ధరాత్రివేళ రేణుకను ఎత్తుకుపోతుంటే, పెద్దరాణి మేల్కొని చూచి, కేక వేయబోయింది. వెనుకనే పొంచియున్న చిన్నరాణి ఆమెను కత్తితో పొడిచి చంపింది.

మాయావి రేణుకను తనగుహకు తీసుకెళ్ళి చంపడానికి ప్రయత్నించాడు. కాని పార్వతీదేవి కృపవల్ల అవన్నీ విఫలమయినాయి. నగర శోధనకై మారు వేషంలోయున్న రాజు అక్కడకువచ్చి మాయావిని చంపి, రేణుకను రక్షించి యింటికి తీసుకెళ్ళాడు.

చిన్నరాణుల కుట్ర తెలుసుకోలేక రాజు తల్లిలేని రేణుకను పెంచమని వారికే వప్పజెప్పాడు. సవతితల్లులిద్దరూ రేణుకను చంపడానికి మరో ప్రయత్నం చేశారు. త్రాచుపామును తెచ్చి రేణుక నిద్రిస్తున్న వుయ్యాల తొట్టిలో వదిలారు. పాము కరచి రేణుక మరణించింది. కాని రాజు పరమేశ్వరిని ప్రార్థించాడు. పరమేశ్వరి కృపవల్ల మళ్ళీ రేణుక బ్రతికింది.

చిన్నరాణులిద్దరూ చేసిన పాపానికి ప్రాయశ్చిత్తం అనుభవించారు. పాము కాటుకు బలియై ప్రాణాలు వదిలారు.

రేణుకాసురుడు రేణుకను అల్లారుముద్దుగా పెంచి పెద్దజేశాడు. ఆమెకు యుక్తవయస్సు వచ్చింది.

ఇది యిలా యుండగా ....

వైకుంఠంలో ఒక సంఘటన జరిగింది. నారదుడు శ్రీహరిని స్తుతిస్తుంటే ఆ స్తోత్రంలో తనపేరు ప్రస్తావించలేదని సుదర్శనుడు (చక్రం) అసూయపడ్డాడు. తన సహాయం లేకుండా శ్రీహరి ఏ ఘనవిజయం సాధించాడో చెప్పమన్నాడు.

శ్రీహరి అతని అహంకారం గుర్తించి అతనికి గుణపాఠం నేర్పాలని, రాబోయే అవతారంలో తాను చక్రం లేకుండా జన్మిస్తాననీ, సుదర్శనుని భూలోకంలో కార్తవీర్యార్జునుడుగా జన్మించమని చెబుతాడు.

రేణుకను జమదగ్నిమహర్షికిచ్చి వివాహం చెయ్యమని పార్వతీదేవి రాజును ఆదేశిస్తుంది. రాజు పుత్రికా సమేతంగా జమదగ్ని ఆశ్రమానికి పయనమవుతాడు.

దేశంలో చక్రవర్తులు కొందరు మునులపై జేసే అత్యాచారాలను అరికట్టడానికి జమదగ్ని మహర్షి కోప దేవతను ఆహ్వానించి తనను ఆవహించమంటాడు. ఆ క్షణంనుంచి జమదగ్ని ముక్కోపిగా తయారవుతాడు.

రేణుకాసురుడు పుత్రికాసమేతంగావచ్చి, తనకుమార్తెను భార్యగా స్వీకరించమని జమదగ్నిని కోరుతాడు. జమదగ్ని రేణుకను పరీక్షించడానికి...."నదీతీరంలో పొడియిసుకతో కుండచేసి, అకుండతో అభిషేకజలం తెమ్మంటాడు. పరమేశ్వరిని ధ్యానించి, రేణుక మునిఆనతి నెరవేరుస్తుంది. యిసుక కుండతో నీరు తెస్తుంది. ఆరాత్రి శివుడు ప్రత్యక్షమై రేణుకను వివాహమాడమని జమదగ్నిని ఆదేశిస్తాడు.

మరునాడు జమదగ్ని—రేణుకల వివాహం జరుగుతుంది. ఆ వివాహాన్ని తిలకించవచ్చిన దేవేంద్రుడు ఆ నూతనదంపతులకు "కామధేనువును" కానుకగా సమర్పిస్తాడు.

నారదుడు భూలోకానికి వచ్చి అహంకార పూరితుడైన కార్తవీర్యార్జునుని దర్బారుకు వెడతాడు. అతని ప్రగల్భాలు వింటాడు. వెంటనే వైకుంఠానికి వెళ్ళి శ్రీహరితో తమరు అవతారం ఎత్తవలసిన సమయ మాసన్నమయినదని గుర్తుచేస్తాడు. శ్రీహరి తాను రేణుకాదేవి గర్భాన పరశురాముడుగా జన్మిస్తానని చెబుతాడు.

కొంతకాలానికి రేణుకాదేవి నలుగురు కుమారులను కంటుంది. ఆ నాలుగవ కుమారుడే—శ్రీహరి అవతారం — పరశురాముడు! అతణ్ణి విద్యాభ్యాసం కొరకు గణపతివద్దకు పంపుతాడు జమదగ్ని!

కొన్ని సంవత్సరాల తరువాత ....

ఒకరోజు రేణుకాదేవి అభిషేక జలంకోసం నదికి వెళుతుంది. ఆకాశంలో నృత్యగానకేళీవిలాసాల్లో విహరించే గంధర్వుల ప్రతిబింబం నదీజలంలో ఆమె కంటబడుతుంది. క్షణమాత్రం ఆమె మనసు చలిస్తుంది. వెంటనే తలపై యున్న కుండ పగిలిపోతుంది. దీనిని దివ్యదృష్టితో గ్రహించిన జమదగ్ని కోపంతో రగిలిపోతాడు. రేణుకను భయంకర కుష్ఠువ్యాధికి బలికమ్మని శపిస్తాడు. తన ఆశ్రమంనుంచి బహిష్కరిస్తాడు.

కార్తవీర్యుడు జమదగ్ని ఆశ్రమానికి వచ్చి, అతి శక్తివంతమయిన కామధేనువును చూచి, దానిని తనకిమ్మని జమదగ్నిని అడుగుతాడు. జమదగ్ని

నిరాకరిస్తాడు. కార్తవీర్యుడు కోపగించి, అతన్ని వధించి కామధేనువును హరించ ప్రయత్నిస్తాడు. కాని విఫలుడై అవమానపడి వెళ్ళిపోతాడు.

రేణుక ఎన్నెన్నో పుణ్యతీర్థాలు సేవించి, ఎందరెందరో దేవుళ్ళకు మ్రొక్కి చివరికి పరమేశ్వరుని అనుగ్రహంవల్ల, ఆకాశగంగలో స్నానంచేసిన ఫలితంగా శాపవిమోచనం పొందుతుంది. కుష్ఠువ్యాధినుంచి విముక్తురాలవుతుంది.

తిరిగి తనభర్త ఆశ్రమానికి వస్తుంది రేణుక. జమదగ్ని కోపం యినుమడిస్తుంది. తాను శపించడం మరొకరి కృపవల్ల ఆమె విమోచనం పొందడం అతనికి మరింత కోపకారణమవుతుంది. వెంటనే ఆశ్రమం విడిచి పొమ్మని ఆజ్ఞాపిస్తాడు. రేణుక వెళ్ళనంటుంది. తన ఆజ్ఞను ధిక్కరిస్తున్నందుకు జమదగ్నికి మరీ కోపం వస్తుంది. వెంటనే తన పెద్దకొడుకులను ముగ్గుర్నీ పిలుస్తాడు. కత్తులు చేతికిచ్చి నరకమంటాడు. వారు నిరాకరిస్తారు. వెంటనే వారిని భస్మం చేసి తన చిన్నకొడుకు పరశురాముణ్ణి పిలుస్తాడు. రేణుకను శిరచ్ఛేదం చెయ్యమంటాడు. పితృవాక్య పరిపాలకుడయిన పరశురాముడు వెంటనే తన గండ్రగొడ్డలితో తల్లి శిరస్సు నరికివేస్తాడు

పరశురాముని పితృభక్తికి మెచ్చుకొని మూడు వరాలు కోరుకోమంటాడు జమదగ్ని! వెంటనే పరశురాముడు తన అన్నలనూ, తల్లినీ బ్రతికించమంటాడు కోపదేవతను పంపించివేయమంటాడు.

జమదగ్ని అతని కోరికలు నెరవేర్చుతాడు. రేణుక ఆమె ముగ్గురు కుమారులు సజీవులవుతారు. పరశురాముడు మాతృహత్యా మహాపాప పరిహారం కొరకు తపస్సు చేయడానికి వెళతాడు. జమదగ్ని తన తపోశక్తి కుమారునికిధారపోస్తాడు. ఈవార్తవిన్న కార్తవీర్యుడు జమదగ్నిపై పగ సాధించటానికి బయలుదేరుతాడు.

తరువాత కథ వెండి తెరపై చూడండి!

— శుభం —



★ పాటలు — పద్యాలు ★

"శి వ యో గి"



దేవుని మాయ తెలియగ లేరు
తెలుసుకోనినా దాటగలేరు ॥దేవుని॥
లోభికి కడు ధన లాభము గూర్చు
వైభవముంటే వేదన పెంచు
అరయగ వశ మౌనా
పరమ శివుని పావనలీలా ॥దేవుని మాయ॥
పాము కోరలో విషమును నిలిపే
పడగ మణులనే విరుగుడు చేసే
చిత్ర విచిత్రములే
శివుని ఘనత చింతన చేయ ॥దేవుని మాయ॥
ఆర్చేవాడూ తీర్చేవాడూ
హరుడని నీవు ఆరాధించు
పాపము తొలగునులే
పరమ శివుని పాదము చేర ॥దేవునిమాయ॥

2. రేణుకాసురుడు....

సద్గుణ నికురుంబ శాంభవి జగదంబ
కామితార్ధదాయి కల్పవల్లి
వరము నిచ్చినావు పరమ కృపామయి
సరగున సఫలమ్ము శాయవమ్మ

3 పాట

విను వీధి నెలవంక ప్రభవించెరా ॥వినువీధి॥
మన పురమేలు యువరాణి జనియించెరా ॥వినువీధి॥
ఇల వేల్పు దయచేత ఇంపారనేడే
కలలే పండినవి కన్నులవిందుగా ॥వినువీధి॥
నెరవేరె చిరవాంఛ ఆనందమాయె
నిజమే ఈభువికే సంబరమాయనే ॥వినువీధి॥

రాజు—రాణులు

ధన్యోస్మి ! ధన్యోస్మి ! దయామయీ ! పావనీ
ధన్యోస్మి త్రైలోక్య కుటుంబినీ
పాహిమాం — పాహిమాం — పరదేవతా
పరిపాలయమాం జగదేకమాతా
శంకరీ......శంకరీ
శుభదీవన నీదే సకలము నీ కృపయే
శంకరీ...శంకరీ
సంతతి లేదను చింతల బాపిన దేవి
నిరతము నీపద సేవను చేతును దేవి
శంకరీ......శంకరీ
నోచిన నోములు పూచిన పిమ్మట నీవే
కంటికి రెప్పగ కావుము మమ్ముల దేవి
శుభదీవన నీదే సకలము నీకృపయే
శంకరీ......శంకరీ

4 రేణుకాసుర ప్రభువు

భవానీ ? భవానీ ? మహాదేవి గౌరి
నగాధీశ తనయా ? సదామాంపాలయ
జననీ...జననీ
పరమేశుని రాణి
కరుణించు భవానీ
ఈ అన్యాయం చేయాలా తల్లీ
చిన్నారిని బ్రతికించు మళ్ళీ





చిన్నారిని బ్రతికించుము మళ్ళీ
జననీ — జననీ
మెచ్చి వరమిచ్చి యిటు వమ్ము సేయకు
పాహి పాహి మృత్యుంజయు దేవి
ప్రాణమునిమ్మా మహిమ చూపవమ్మా
జీవనదాయి! నీబిరుదమ్మా
జననీ
నిష్ఫలమవరాదు నీ వరమేదియూ
నీదరి జేరు ముల్లోలలోన
బ్రోచేవారు-లేరులేరు-తల్లీ
ఇంతకుమించి కోరను తల్లీ
జననీ ... జననీ
ఈ అన్యాయం చేయాలా తల్లీ
నా చిన్నారిని బ్రతికించు మళ్ళీ ॥నాచిన్నా॥

నారదమహర్షి

శ్రీభక్త మందార శ్రితపారిజాత
శిష్టజన రక్షకా చిన్మయరూప
రాక్షస సంహార మోక్షప్రదాత
ప్రత్యక్ష దైవమా ప్రహ్లాద వరదా
అవనిభారము బాప అవతారమెత్తి
అసహాయముగ నీవు అరుల ద్రుంచేవు
నీ మహిమ వర్ణించ నేనెంతవాడ
నీకిదే వందనము నిర్మల చరిత
నమోనారాయణ నమస్తే నమః

"సుదర్శనుడు-శ్రీమహాలక్ష్మి"

లక్ష్మి - మత్స్యావతారమ్ము-మాధవుడెత్తగా
నీ సహాయము లేదు వీసమేని
సుదర్శ - సోరచేప రూపాన-సోమకు ద్రుంచగా
దాని ముక్కున నన్ను దాల్చినారు
లక్ష్మి - వనజ నాభుడు — బ్రోచె వసుధ వరాహమై
కూడ తోడ్పడినావ కొంచమైన
సుదర్శ - వాడికోరల దాగి పరువు నిల్పితినమ్మ
ఆయనే నాసాక్ష్యమడుగవమ్మ
లక్ష్మి - నరశింహరూపు శ్రీహరి ధరించిననాడు
నీవెట్లు బాసట నిలచినావు?
సుదర్శ - కోటికత్తులమించు-గోళ్ళలో గుట్టుగా
నెలకొన్న శక్తిని నేనెకాదా



వేయి మాటలు కలదమ్మ పేర్కెట్లు
చక్రియనియెడి బిరుదమ్ము సంక్రమించె
నేను లేకున్న శ్రీహరి నిముషమయిన
నిలువలేరు మదాంధుల గెలువలేరు॥

8 "రేణుకాసుర—రేణుకాదేవి"

హర హర శివ శివ నమామి దేవ
అచల నివాసా పరమేశా
హర హర శివ శివ నమామి దేవ ॥అచల॥
సన్ముని వందిత శాంభవీశా
సకల చరాచర జీవాధారా ॥సకల చరా॥
శంభో శంకర దురితలయంకర



సద్గుణ నిర్గుణ ద్వంద్వాతీత
ఓం నమశ్శివాయ ॥హరహర॥
చల్లని చూపులు చూచే దేవా
సతతము చేతును నీ పదసేవా
ఎల్లవేళలా తోడునీడగా
కావగదయ్యా నిరతము నీవే
వందే
వందే శంభు ఉమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాంపతిం
వందే సూర్యశశాంకవహ్నినయనం వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయంచ వరదం వందే శివం శంకరం॥
ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ
హర హర శివ శివ నమామి దేవ
అచల నివాసా పరమేశా
హర హర శివ శివ నమామి దేవ

9 రేణుకాదేవి

ఆనందదాయి ఆనందదాయి ఈసీమ యేగా
ఆనందదాయి ఈ సీమ యేగా
ఇలలో దివియే ఈ పుణ్యభూమి
తొలిసంజెవేళ బాలార్కలీల
పాపాలవారించు పావనమ్ముచాల ॥ఆనం॥
ఈ పూలబాల ఈ లేడికూన
ఏపూజ చేసి జన్మించినాయో
ఇచ్చట జీవనమే హాయి ॥ఆనంద॥
ఏ రాజుకైనా లేనట్టి శాంతి
ఈ ధామమందే

ఈ ధామమందే ఇంపారదోచు
కావున నామది వేరేపోదు ॥ఆనంద॥

10 "రేణుకాదేవి"

శ్రీ మంగళా గౌరీదేవీ భవానీ
చిదానంద విశ్వేశురాణి ॥శ్రీమంగళా॥
సదా నిన్ను ధ్యానించుదానన్ కదా
నీకు సాధ్యమ్ము కానట్టిదేముంది దేవీ భవానీ!
బాటచూపించుమా-మాట దక్కించుమా!
మునిన్ మెప్పించుమా!
నమస్తే నమస్తే నమః
నీ పాదమే నమ్మితి మాతా!
నెరవేర్చు మునియానతి భవానీ!
అవలీలగా యీ అఖిలజగాలు
శూన్యమునుండే సృజియించినావే
నీ కృపచేత ఈడేరు వాంఛ
నిరతము సేతు నీ పాదపూజ
నెరవేర్చు మునియానతి ॥నీ పాదమే॥
భవానీ — భవానీ — భవానీ — భవానీ

11 రేణుకాదేవి



ఉదయించె పాపాయి ముదమార లాలి
॥ఉదయిం॥
నాపూజ ఫలియించె తొలిచూలు తనయ
ఏపార లభియించె సుఖరాశి ఈవేళ
॥ఉదయిం॥
గారాల కలపండె మలిచూలు తనయా

రేరాజు చెలువమ్ముకలదోయి నీలోన
వీరాధి రణవీర ఉదయించినావా
నీరూపు-నీ పేరు-నిలిచేను-జగమందు ॥ఉదయిం॥

12 గంధర్వుల నృత్యం



అందాలలోనే ఆనందముంది
ఆనందమందే అమరత్వము
అదే జీవితం అదే కామితం ఆసాంతము
ఆకాశగంగ అలలందు ఈదే
అవకాశమేగా అరుదైనది
గగనాన తేలి కలవోలెసోలి
కళాజీవులై సదాయుండుటే కైవల్యము
ప్రియురాలి చేయి పెనవేయ హాయి
సిరితేనెలూరు మరులందునే
ప్రియురాలి పెదవి దేవేంద్ర పదవి
విలాసాలతో వినోదించుటే విలువైనది

13 రేణుకాదేవి

కఠోర మీఘోర పటు శాపమేలా
పటు శాపమేలా
నా పాపమేమి! మహాశాపమేల?
దయనీకు రావా! విమోచనమే లేదా
నాపూజ కుసుమించి విషమించెనేమో
కోపాగ్ని జ్వాల దహించేను మేను
ఇన్నాళ్ళనోము విఫలమేన శంభో!
నే తాళలేను నివారింపలేవా
నా పాపమేమి! మహాశాపమేలా?

నా పాపములరాశి ముఖమందు జూప
లోకమ్మునన్ను ఎలా చూడనోపు
నాస్వామి సేవ యడబాయలేను
ఉమాహృదయ వాసా విమోచనమే లేదా?
విమోచనమే లేదా?

14 రేణుకాదేవి

పద్యం

గంగాతరంగ రమణీయ జటాకలాపం
గౌరీ నిరంతర విభూషిత వామభాగం
నారాయణః ప్రియమనంగ మదాపహారం
వారాణసీపుర పతింభజ విశ్వనాథం॥

15 పద్యం

వాచామ గోచర మనేక గుణస్వరూపం
వాగీశ విష్ణుసుర సేవిత పాదపీఠం
వామేన విగ్రహా వరేణ కళత్రవంతం
వారాణసీపుర పతింభజ విశ్వనాథం

16 రేణుకాదేవి

దేవా...
గంగాధరా...
మహాదేవ గంగాధరా...
గంగాధరా......
తరియించితి...
మహాదేవ గంగాధరా...
గంగాధరా...



కామితదాత కరుణాసింధు
వందన మిదియె గైకొనుదేవా
కామితదాత కరుణాసింధు
మహాదేవ గంగాధరా...
గంగాధరా...
దేవా...దేవా
గంగాధరా...
గంగాధరా...గంగాధరా
మహాదేవ గంగాధరా—
॥మహాదేవ గంగాధరా॥



17 పరశురాముడు పద్యం
ఓరీ హాంతక! దుర్మదాంధ ఖలుడా యుర్వీతలేంద్రాధమా
నేరంబేమియు జేయనటి జమదగ్నిం జంపి జీవింతువా
నీ రక్తంబును కళ్ళజూచి పిదపన్ నిద్రింతు ముమ్మాటికిన్
బోరుం జంపెదలేనిచో పరశురాముండన్న పేరేలరా॥

18 పద్యం
ముల్లోకమ్ముల నెందు దాగినను యామూధాత్మగాలించివే
తల్లీ తప్పక పటి చంపెదను ఆ ధాత్రీశుడెందమ్ములో
నల్లం దెచ్చియె తర్పణమ్ము విధిగా నాతండ్రికిం జేతు ఈ
యుల్లంబప్పుడే చల్లనౌను జననీ యోచించి దీవించుమా॥

19 పద్యం
వచ్చినవాడు భార్గవుడవశ్యము
చంపగ వచ్చినాడు నీ
వెచ్చని పచ్చినెత్తురులు
వెల్లువ చేయగలాడు ధీరతన్

చెచ్చెర సంగరాన రిపుసేనల
చెండెడి వీనిచేత నీ
పుచ్చె నిజమ్ముగా నెగిరిపోవును
పోరికి రమ్ము దుర్మతీ॥

20 కార్తవీర్యార్జునుడు పద్యం
నాతో మార్కొనలేరు నిర్జరపతీ నాగేంద్ర బృందారకా
రాతుల్ మున్నుగ వీరులెవ్వరును పోరన్ ధీర సంగ్రామకుం
డీ త్రైలోక్యమునందు లేడుసుమ నాయీ రెండుహస్తంబులే
చేతుల్ వేయి సమానమంచు మదిన్ చింతించరా ఢింభకా॥

21 పరశురాముడు పద్యం
మాటునదాగి బాణముల
మాయకుడా మునినాథు వెన్నులో
నాటుట కాదురా! కమల
నాథ సమాన పరాక్రమాన ము
క్కోటి సురాళిముందు కడు
ఘోర రణమ్మొనరించి మించినిన్
వేటున వేసెదన్ గగన
వీదుల పోర గరమ్ము దుర్మతీ॥

